


## ఎస్పీ మలిక గార్గ్ కు బ్రహ్మరథం పట్టిన పోలీసులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 13 మంగళవారం సంపుటి : 28 సంచిక : 33

# వైసిపి గ్రూపులపై టీడీపీ డేగ కన్ను

### - అసమ్మతి నేతలకు గాలం వేస్తున్న టీడీపీ నాయకులు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) మార్కాపురం నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు,వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నుంచి పోటీ చేయనున్నారు. దీంతో ఎన్నికల వ్యూహాలకు టీడీపీ నాయకులు పదును పెట్టారు. వైశ్య సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు రాంబాబు వైపు కు గుత్తగుంపగ పోకుండా పావులు కదుపుతున్నారు. అంతేకాదు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ రెండు వర్గాల్లో ఏదో ఒక వర్గం నాయకులను తమ వైపు కు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే టీడీపీ నాయకులు, ఏఏ గ్రామాల్లో వైకాపా వర్గాలు ఉన్నాయి, ఎవరెవరు ఆ వర్గాలకు నాయకత్వం వహిస్తున్నారు అనే అంశంపై లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. మార్కాపురం మండలంలోని ఒక గ్రామానికి చెందిన వైకాపా నాయకుడితో టీడీపీ నాయకులు టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తర్లుపాడు మండలంలో ఓ గ్రామం నాయకుడు ఇప్పటికే టీడీపీ నాయకుని తో మాటామంతీ కలిపినట్లు స్పష్టం అవుతోంది. వైకాపా లోనే ఉంటూ, టీడీపీ కి ముఖ్యంగా కందుల నారాయణ రెడ్డి కి అనుకూలంగా వ్యవహరించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇలాగే చాలా గ్రామాల్లో వైకాపా వర్గాలు టీడీపీ నాయకులతో టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద వైకాపా వర్గాలపై టీడీపీ నాయకులు డేగ కన్ను వేసినట్లు తెలుస్తోంది.

---

## పరిచయ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన నేతలు





అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు నేతృత్వంలో స్థానిక కిట్స్ కళాశాల లో గిద్దలూరు నియోజకవర్గ నాయకులను, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కి పరిచయం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనువాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో 2లో

## బిజెపిలో చేరిన డాక్టర్ ఏలూరి




అగ్ని న్యూస్ , మార్కాపురం : పెద్దారవీడు మండలం గొబ్బూరు కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విజయవాడలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరారు.రామచంద్రారెడ్డిని, పురందరేశ్వరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి అభివృద్ధికి రాంచంద్రారెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని 2లో

అంగన్వాడి చిన్నారులతో అక్షరాలు దిద్దించిన

# రైతు బిడ్డ భాగ్యలక్ష్మి



అగ్ని న్యూస్, దోర్నాల: నేటి బాలలే రేపటి పౌరులని పెద్దదోర్నాల మండలంలోని చిన్న దోర్నాల అంగన్వాడి సెంటర్ నందు సోమవారం రైతుబిడ్డ భాగ్యలక్ష్మి చిన్నారులతో  అక్షరాలు దిద్దించారు. చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందుతుందా లేదా అని అంగనవాడి కార్యకర్తను, ఆయాను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంలో ఎటువంటి లోపం ఉన్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యానికి భంగం కలగకుండా సమయానికి పౌష్టికాహారాన్ని అందించాలని అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు. అనంతరం రైతు బిడ్డ భాగ్యలక్ష్మి అంగన్వాడీ బాల బాలికలకు తినుబండారాలను అందించారు.

## నూతన తహాశీల్దార్ గా  జి. సిద్ధార్థ



అగ్ని న్యూస్, గిద్దలూరు: మండల నూతన తహాశీల్దార్ గా జి. సిద్ధార్థ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్, జిల్లా వి ఆర్ ఓ ల సంఘ అధ్యక్షులు వై పి రంగయ్య, ఆఫీస్ సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు తదితరులు తహాశీల్దార్ కు స్వాగతం పలికారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# ఎస్పీ మలిక గార్గ్ కు బ్రహ్మరథం పట్టిన పోలీసులు

ఒంగోలు: బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ కు జిల్లా పోలీస్ అధికారులు బ్రహ్మరథం పట్టారు . జిల్లా ఎస్పీ మలిక గర్గ్ కి సోమవారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను అని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.టాప్ లెస్ జీప్ లో ఎస్పీ మలిక గార్గ్ ను ఎక్కించి, పోలీసు అధికారులు స్వయంగా జీప్ కు తాడు కట్టి లాగడం గొప్ప గౌరవంగా భావించవచ్చు.

# పరిచయ కార్యక్రమానికి  భారీగా తరలివచ్చిన నేతలు

ఉన్న పలు మండలాల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అన్నా ను వ్యతిరేకిస్తున్న వర్గం నేతలు ఈ సమావేశానికి కూడా డుమ్మా కొట్టారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కెపి నాగార్జున రెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్య మంత్రి గా చేయడం కోసం మనమంతా కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం మండలాల వారీగా నాయకులను, కెపి నాగార్జున రెడ్డి కి పరిచయం చేశారు. ఆదివారం ఏవన్ గ్లోబల్ కాలేజీ లో నిర్వహించిన మార్కాపురం నియోజకవర్గ సమావేశం కూడా విజయవంతం అయింది. పరిచయ కార్యక్రమం పూర్తి కావడంతో పార్టీ ఇన్చార్జిలు నియోజకవర్గ పరిధిలో ప్రచారం నిర్వహించే అవకాశం ఉంది.

# బిజెపిలో చేరిన డాక్టర్ ఏలూరి

పురందరేశ్వరి ఆకాంక్షించారు. పార్టీలో చేరిన అనంతరం డాక్టర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గ్రామ గ్రామాన అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి వెంకట రెడ్డి, రాష్ట్ర అధికారప్రతినిధి లంక దినకర్, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరి దేశ పటిష్టత కోసం పనిచేద్దాం - పీవీ



అగ్ని న్యూస్, తర్లుపాడు: యువకులు, మేధావులు, జాతీయ భావాలు కలవారు అందరూ బిజెపిలో చేరి దేశ పటిష్టత కోసం పనిచేయాలని భారతీయ జనతా పార్టీ మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ  నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధి పరుస్తున్నందున ఆకర్షితులై మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంతర్లుపాడు మండలం సీతానాగులవరం గ్రామంలో కొన్ని కుటుంబాలు పి వి కృష్ణారావు ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు. వారికి సాదరంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మందాడి శ్రీనివాసులు, బెల్లం కాశయ్య, శాఖమూరి చంద్రశేఖర్, రావూరి రామకృష్ణ, వేల్పుల చెన్నకేశవులు, రావూరి రమేష్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు గాయం లక్ష్మిరెడ్డి, వాసవి ప్రియ లింగాల నాగరాజు  పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అన్నాను కలిసిన

## లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబు ను సోమవారం శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో అన్నాను కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాలుని హరిహరరావు, గుంటక సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ మినిస్టర్ అసోసియేషన్

# ఏకగ్రీవ ఎన్నిక



అగ్ని న్యూస్, మార్కాపురం: పంచాయతీ మినిస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా కుందూరు వెంకట రమణారెడ్డి ఎన్నికయ్యారు. రమణారెడ్డి మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్నారు. సెక్రటరీ గా జెడ్పీ బాలుర హైస్కూల్ రికార్డు అసిస్టెంట్ వై. రమేష్ రెడ్డి, ట్రెజరర్ గా సీనియర్ అసిస్టెంట్ జి పద్మనాభ రెడ్డి, జాయింట్ సెక్రటరీ గా పిఆర్ రికార్డు అసిస్టెంట్ మహబూబ్ బాషా ,వైస్ ప్రెసిడెంట్ గా మధుసూదనరావు (రికార్డు అసిస్టెంట్ జెడ్పీ హైస్కూల్ రాయవరం), జిల్లా కౌన్సిల్ గా అల్లు శివ జయ ప్రతాప్ రెడ్డి, ( సీనియర్ అసిస్టెంట్ పిఆర్ మార్కాపురం) రెండో జిల్లా కౌన్సిలింగ్ నీలం లక్ష్మి దేవి( జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల మార్కాపురం) అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# బీసీలకు గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి

**- జిల్లా అధికార ప్రతినిధి శాసనాల**

అగ్ని న్యూస్,ఒంగోలు: బీసీలకు గుర్తింపు తెచ్చిన పార్టీ టిడిపి అని జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం తెలిపారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు,ఒంగోలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో . సోమవారం ఒంగోలులోని పాటిబండ్ల గోపాల స్వామి మండపంలో జయహో బిసి సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ బాలాజీ,పార్టీ పరిశీలకులు వినుకొండ సుబ్రమణ్యం,పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్న బీసీలకు అన్ని రకాలుగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత టిడిపి దేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాయే తప్పా వారి అభివృద్ధికి ఏ మాత్రం పాటు పడలేదని విమర్శించారు. రాజకీయంగా ఉన్నతమైన స్థానాన్ని కల్పించాలనే ఉద్దేశంతోనే ఎన్టీ రామారావు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి పంచాయతీ సర్పంచులుగా, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులుగా, జిల్లా పరిషత్తు చైర్మన్ లుగా అవకాశం కల్పించి సమాజంలో ఉన్నతమైన హోదా ఇచ్చారని అన్నారు.అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో అత్యంత కీలకమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా పుట్టా సుధాకర్ యాదవ్ నియమించారని గుర్తు చేశారు. అలాగేఆదరణ కార్యక్రమం ద్వారా బలహీన వర్గాల వారు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేందుకు వివిధ యంత్రాలను అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టడం జరిగిందనిఅన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం చేయడమే కాకుండా కేవలం పదవులను పంచేందుకు మాత్రమే 56 కార్పొరేషన్లుగా విడదీసి నిధులు, అధికారాలు ఏమి లేకుండాఉత్సవ విగ్రహాలుగా మార్చిందని విమర్శించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్ని మాయమాటలు చెప్పినప్పటికి బలహీన వర్గాలు ముఖ్యంగా అట్టడుగు వర్గాలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని తాపత్రయపడుతున్నారనిఅన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధించడం ఖాయమని దీన్ని ఏ శక్తి ఆపలేదని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ధీమా వ్యక్తం చేశారు.



# నేడు వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ

అగ్ని న్యూస్,పెద్దారవీడు:నేటి ఉదయం 10 గంటలకు పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా 4వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని చెక్కులు పంపిణీ చేస్తారని, ఈ సమావేశంలో పెద్దారవీడు మండలంలోని ప్రజాప్రతినిధులు మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ కమిటీలు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, కార్యకర్తలు, వై ఎస్ ఆర్ సి పి అభిమానులు అందరు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# నేడు తోకపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: నేటి సాయంత్రం 5  గంటలకు మండలం లోని తోకపల్లి గ్రామ పంచాయతీ  లో  భవిష్యత్తు గ్యారెంటి-ఇది బాబు ష్యూరిటీ,  గడప గడప కార్యక్రమం జరుగుతుందని పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొననున్నారని, పెద్దారవీడు మండలంలోని నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, అనుబంధ, మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పడమటిపల్లిలో బాబు ష్యూరిటీ

# భవిష్యత్ గ్యారంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలం లోని పడమటపల్లి గ్రామంలో మంగళవారం కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో హారతులు పూలదండలు, శాలువాలతో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి కి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి  వివరించారు. నలభైసంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరుచంద్రబాబు నాయుడు అని,అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడు ను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలుగుదేశం నాయకులు ఇంటింటికి తిరిగి కార్యక్రమం చేపట్టారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజులరెడ్డి, నారు వెంకటేశ్వర్ రెడ్డి, శనగ నసర్ రెడ్డి, అశోక్ రెడ్డి , జంకే రమణారెడ్డి లు పాల్గొన్నారు



# 14 న గుంటూరులో జరిగే సభను జయప్రదం చేయండి

## - దళిత నేత నీలం విజ్ఞప్తి

అగ్ని న్యూస్, మార్కాపురం: అణగారిన వర్గాలపై ప్రభుత్వ అణచివేత, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఈనెల 14 న  జరుగు అధిక జన మహా సంకల్ప సభను జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేందర్రావు విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతుందన్నారు. పేదరికం, అనచివేత,దోపిడీ సామాజిక న్యాయానికి నోచుకోని అధిక జనుల కోసం విజయ్ కుమార్ ఈ సభను ఏర్పాటు చేస్తున్నారన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర పాలనలో అగ్రకుల మనువాదుల పాలనలో అధిక జనులైన పేదలు ఆకలి, అవిద్య, ఆర్థిక దోపిడీ  అధికారానికి దూరంగా అల్లాడుతున్నారన్నారు. అల్ప సంఖ్యాకులుగా ఉన్న అగ్రకుల మనువాదులు అధిక జనులైన వారిని రూపాయి బియ్యం పెన్షన్ల పేరిట మోసం చేస్తున్నారన్నారు. అధిక జనులు ఓట్లు వేసే యంత్రాలుగా మారిపోయి అగ్రకుల జండాలను మోసే ఎన్నికల కూలీలుగా మిగిలిపోయారన్నారు. అధిక జనుల్లో నెలకొన్న ఈ అసంతృప్తిని అస్పృశ్యతను అధికార దోపిడీని అగ్ర కులాల రాజకీయ వ్యాపారాన్ని ప్రత్యక్షంగా ప్రజలతో పంచుకోవడానికి రిటైర్డ్ ఐ ఏ ఎస్ విజయ్ కుమార్ 142 రోజులు 2729  కిలోమీటర్లు గ్రామాలు పట్టణాలలో పర్యటించాడన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆర్థిక అణచివేత దళితుల దోపిడీ  తొ అధికార సామాజిక వర్గం పెట్రేగి పోయిందనీ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర పేదలకు స్వేచ్ఛ లేదన్నారు. ఎస్సీ ఎస్టీలకు కూడా ప్రభుత్వంలో చదువుకోవడానికి స్కాలర్షిప్ లు ఇవ్వడం లేదన్నారు. దళిత వాడల్లోని స్కూల్స్ లను విలీనం పేరుతో మూసివేసి స్కూల్ ను విలీనం పేరుతో మూసివేసి దళితులను విద్యకు దూరం చేసిందన్నారు.  గతంలో అమలులో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిందని దళితులు ఆవేదన చెందుతుందన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు జైలు నుంచి బయటికి వస్తే దండలు వేసి ఊరేగింపు చేయడం ఈ ప్రభుత్వ దళిత వ్యతిరేక ఫ్యాక్షన్ కి నిదర్శనం అన్నారు. ఎస్సీ ఎస్టీ బిసి లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి సైకిల్ కొనుక్కోవడానికి కూడా సబ్సిడీ రుణాలు జగన్ ప్రభుత్వంలో లేవన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఒక్క పోస్టుకూడా భర్తీ చేయకుండా మరలా మరో ఏడాది పొడిగించడం ఈ ప్రభుత్వం మాయాజాలం అన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో రోడ్లు నీరు స్మశానాల వసతి కూడా లేదన్నారు. దళిత ఎంఎల్ఏ లు, మంత్రులు తమ పదవుల కోసం ప్రభుత్వంతో రాజీ పడిపోయి డమ్మీలుగా మారారని ఈ నేపథ్యంలో అధిక జనులు స్వేచ్ఛ, సామాజిక న్యాయం అధికారం బడ్జెట్లో వాటా ఆర్థిక సంక్షేమ నిధుల సాధనకై ఈనెల 14వ తేదీన ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగు అధిక జన మహా సంకల్ప సభ ను జయప్రదం చేయవలసిందిగా నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. మార్కాపురం లోని బస్ స్టాండ్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు జనుమల నాగయ్య అధ్వర్యంలో ఈ సభకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాలపోలు శాంత కుమార్, వి.సి.కె పార్టీ నియోజవర్గ అధ్యక్షులు నూతలపాటి రాజు, వి.సి.కె పార్టీ జిల్లా మహిళ ప్రధానకార్యదర్శి పులుకురి మే, తపెట్ల శ్రీనివాసులు, జుంజు మహేష్, రెడ్డేపోగు తిమోతి, కాకుమాని రవి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన ఎస్పీ పరమేశ్వర రెడ్డి

అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రకాశం జిల్లా ఎస్పీ గా పరమేశ్వర రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్పీ ని జిల్లాలో ఉన్న డియస్పీలు,సిఐ లు, ఎస్ఐ లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## భవిత కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: త్రిపురాతకంలోని భవిత కేంద్రాన్ని సోమవారం ఎంఈఓ తులసి మల్లికార్జున నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు ఫిజియోథెరపీ సేవలు, దివ్యాంగ విద్యార్థులకు రోజువారి కార్యక్రమాల నిమిత్తం అవసరమైన నైపుణ్యాలు తెలియజేయాలన్నారు. విద్యార్థులందరికీ మధ్యాహ్నం భోజనం పథకం తప్పనిసరిగా అమలు చేయడమే కాకుండా సాధరణ విద్యార్థులతో సమానంగా అందజేయాలని కోరారు.


## 25 వ వార్డులో

# భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం





అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 25 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, ఝాన్సీ, భాను, తాళ్లపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, 25 వ వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ద్విచక్ర వాహనం మాయం



అగ్ని న్యూస్,గిద్దలూరు:గిద్దలూరు రిజిస్టర్ ఆఫీస్‌బయట మధ్యాహ్నం 3 ల ప్రాంతం లో పార్క్ చేసి ఉన్న ఎపి39ఎఫ్ఎ 9665 ప్యాషన్ ప్రో బ్లాక్ కలర్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియనివ్యక్తులు మాయం చేశారు.దీంతో ద్వి చక్ర వాహనదారులు కంగారు పడుతున్నారు.

# నాయకులందరు కలిసి రావాలి



## - అసమ్మతి నేతలకు ఎమ్మెల్యే అన్నా విజ్ఞప్తి

అగ్ని న్యూస్, మార్కాపురం:తమ అధినాయకుడు ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ విజయానికి నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలనీ గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్ ఛార్జ్ అన్నా రాంబాబు పేర్కొన్నారు.మార్కాపురం కిట్స్ కళాశాలలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన పరిచయ కార్యక్రమంలో అన్నా ఆవేదన భరిత ప్రసంగం చేశారు.గిద్దలూరు వైసిపి ఇన్చార్జ్ మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని ఈ కార్యక్రమం ద్వారా గిద్దలూరు వైసిపి కార్యకర్తలకు నాయకులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ జగన్ బొమ్మపై పదవులు సాధించిన వారు పరిచయ కార్యక్రమానికి రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ఇన్చార్జిని ప్రకటించినా కలిసికట్టుగా రాకపోవడంపై ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రశ్నించారు.తనను వ్యతిరేకించినా తాను బాధపడలేదని జగన్ ప్రకటించిన ఇన్చార్జిని కూడా విస్మరించడం ఎంతవరకు సమంజసమన్నారు.ఇప్పటికైనా అధినాయకుడు ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ విజయానికి నాయకులందరూ కలిసి రావాలని అన్నా రాంబాబు కోరారు.మార్కాపురంలో జరిగిన వైకాపా నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిచయ కార్యక్రమంకు ఐదు మండలాల ఎంపీపీలు ,అర్థవీడు జెడ్పీటీసీ సభ్యురాలు, గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డీ. రామకృష్ణ, కౌన్సిలర్లు మానం బాలిరెడ్డి, పెద్ద వలి, గడ్డం బాస్కర్ రెడ్డి లొక్కు రమేష్, కోఆప్షన్ సభ్యుడు దమ్మాల జనార్దన్ గైర్హాజరయ్యారు.






## ఏపీఐఐసి చైర్మన్ గా జంకె వెంకటరెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం:ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపిఐఐసి)చైర్మన్ గా జంకె వెంకట రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.జంకె వైసిపి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. అలాగే 1994 లో ఇండిపెండెంట్ అభ్యర్థి గా,2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే గా వున్న ఈయనకు ఆ ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్ కెపి నాగార్జున రెడ్డికి ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఈ సారి 2024 ఎన్నికల్లో నైనా ఎమ్మెల్యే టిక్కెట్ తనకే దక్కుతుందని భావించిన భావించారు. అయితే అనూహ్యంగా టిక్కెట్ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కు రావడంతో జంకె అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వలేక పోయిన వైసిపి అధిష్ఠానం, జంకె ను సంతృప్తి పరచేందుకు కీలకమైన కార్పొరేషన్ పదవి ఇచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## రథ సప్తమి వేడుకలకు ఎమ్మెల్యే అన్నా ను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ సభ్యులు




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ప్రజల ఇలవేల్పు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ఈ నెల 16 వతేదిన రథసప్తమిని పురస్కరించుకొని నిర్వహించే మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబుని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. సోమవారం మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే ఆన్నా నివాసంలో ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నా ను కలిసి ఆహ్వాన పత్రిక అందచేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించే పలు రకాల సాంస్కృతిక, వాహన సేవలు ఎమ్మెల్యే అన్నా కు వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం, వూటుకూరి రామకృష్ణ, రామడుగు రమేష్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL